ఆలయంలో అభిషేకం



కుత్బుల్లాపూర్ : జీడిమెట్ల డివిజన్ వైష్ణవి ఎన్‌క్లేవ్ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం అభిషేకం నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు గుడి తెరిచి ఉంటుందని ఆలయ కమిటీ పేర్కొంది. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భాగ్యలత, అవని, రాధిక, హరిణి, అనురాధ పాల్గొన్నారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న పోలీసులు

జీడిమెట్ల: పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్ అన్నారు. మంగళవారం జీడిమెట్ల పీఎస్‌లో పీఎస్ పరిధిలోని కాలనీ వాసులతో పోలీసులు పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరైనా కావాలని గొడవలు సృష్టిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు ప్రేమ్‌సాగర్, సత్యనారాయణ, తేజశ్రీ, రాంచంద్రయ్య, నాయుడు వివిధ కాలనీలవాసులు పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

సాక్షి,సిటీబ్యూరో: మేడిపల్లి మండలంలో కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల కోసం రజకులకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిన స్థలంలో రాత్రికి రాత్రి గుడిసెలు వేసి రేవంత్‌రెడ్డి పేరు పెట్టి కబ్జాలకు పాల్పడటం దారుణమని, వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి సత్యం డిమాండ్ చేశారు. ఈ కబ్జాల వెనుక కాంగ్రెస్ నేతల హస్తం ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై విచారణ జరిపి దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మురుగురహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

- కల్వర్టు నిర్మాణాలతో తప్పనున్న వరదముప్పు
- బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే వివేకానంద్



వెంకన్నహిల్స్ ఫేజ్ 2లో కల్వర్ట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్ తదితరులు

కుత్బుల్లాపూర్: మురుగురహిత నియోజకవర్గంగా కుత్బుల్లాపూర్‌ను తీర్చిదిద్దుతానని బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్ వెంకన్న హిల్స్ 2 కాలనీలో కల్వర్టును మంగళవారం స్థానిక కార్పొరేటర్ చెరుకుపల్లి తారాచంద్రారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాలా పరివాహక ప్రాంతాల్లో అకాల వర్షాలతో ముంపునకు గురి కాకుండా నాలాకు ఇరువైపులా రిటైనింగ్ వాల్స్‌లతో పాటు సురక్షింగా రాకపోకలు సాగించేందుకు కల్వర్టులను పూర్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధి రాములు, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లాగౌడ్, కాలే నాగేష్, కాలే గణేష్, విజయ్ హరీష్, నదీమ్ రాయ్, బాల మల్లేష్, వెంకన్న హిల్స్–2 కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జయం చారి, ఉపాధ్యక్షులు ఏ.ఎల్. నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

శ్రీకృష్ణ పరమాత్ముడు భగవద్గీత ద్వారా ప్రపంచానికి ధర్మమార్గాన్ని ప్రబోధించారని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. సుభాష్‌నగర్ పైప్‌లైన్ రోడ్డులో శ్రీకృష్ణ ప్రణామి సేవా సమితి ఆధ్వర్యంలో డాక్టర్ శ్రీ సదానంద్ జీ మహారాజ్ పర్యవేక్షణలో నూతనంగా నిర్మించనున్న శ్రీకృష్ణ భగవానుడి ఆలయానికి మంగళవారం శంకుస్థాపన చేశారు.

అధికారులు ప్రణాళికలతో ముందుకెళ్లాలి

- వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడొద్దు
- ఎంపీ ఈటల రాజేందర్



ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతున్న ఎంపీ రాజేందర్

కుత్బుల్లాపూర్ : వర్షం పడ్డ సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు ప్రణాళికలతో ముందుకెళ్లాలని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల ప్రజలు గత సంవత్సరం వర్షం వల్ల ఇబ్బందులు పడ్డ విషయంపై ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన ఇంజనీరింగ్ అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేంకటేశ్వర నగర్ నాలా చింతల్ మీదుగా ఏర్పాటు చేసే దిశగా ఎస్ఎన్‌డీపీ అధికారులతో చర్చించి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఇళ్ల మధ్యలో నుంచి వెళ్తున్న నాలాను పరిశీలించి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా ఫస్ట్ ఎవెన్యూ, వెంకన్న హిల్స్ ప్రాంతాల్లో వర్షం పడ్డ ప్రతిసారి కాలనీలో నీట మునగడం పరిపాటిగా మారిందని, అక్కడ ఎస్ఎన్‌డీపీతో సర్వే చేయించి రిటర్నింగ్ వాల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో కూకట్‌పల్లి జోనల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ చిన్నారెడ్డి, కుత్బుల్లాపూర్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీగణేష్, డిప్యూటీ ఇంజనీర్ పాపమ్మ, ఏఈలు అనురాగ్, యుగంధర్ పాల్గొన్నారు.

నూతన చట్టాలతో కార్మికులకు అన్యాయం



షాపూర్‌నగర్ ప్రధాన రోడ్డులో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నాయకులు

- లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలి
- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసూఫ్
- జులై 9న దేశవ్యాప్త సమ్మె

కుత్బుల్లాపూర్: పరిశ్రమల యాజమాన్యాలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం చేసిన 29 కార్మిక చట్టాలతో కార్మికులకు తీరని అన్యాయం జరుగుతోందని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసూఫ్ అన్నారు. కార్మిక వ్యతిరేక కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జీడిమెట్ల పారిశ్రామికవాడ నుంచి షాపూర్‌నగర్ ఉషోదయ టవర్స్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ.. లేబర్ కోడ్‌లతో కార్మికులను బానిసలుగా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం యత్నిస్తోందన్నారు. నూతన కోడ్‌లతో యూనియన్ ఏర్పాటుకు అవకాశం ఉండదని అన్నారు. అదే విధంగా పని వేళలను 12 గంటలకు మార్చే అవకాశముందన్నారు. కార్మికులు చట్టబద్ధంగా సమ్మె చేసే హక్కు లేకుండా ఉందని, సంక్షేమ పథకాలు నీరుగార్చే విధంగా కోడ్‌లు ఉన్నాయన్నారు. 52 శాతం సభ్యత్వం ఉన్న సంఘానికి మాత్రమే గుర్తింపు ఉంటుందన్నారు. జులై 9న దేశ వ్యాప్త సమ్మె నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు స్వామి, ఉపాధ్యక్షుడు మహేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్ రావు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అశోక్, నాయకులు రాములు, నరసింహారెడ్డి, జార్జి, గురప్ప, లక్ష్మణ్, దేవదానం, టీయూసీఐ నాయకుడు ప్రవీణ్ కుమార్, బీఆర్‌టీయూ నాయకుడు రవి పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలి

నిజాంపేట్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని సీఐటీయూ జిల్లా నాయకులు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బాచుపల్లి ఇండస్ట్రీయల్ ఏరియా బొల్లారం చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోరాడి సాధించిన చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్రం ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. కార్పొరేటీకరణ విధానాలను తిప్పికొట్టేదానికి కార్మికవర్గం సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో యాదన్న, ప్రవీణ్, మాణిక్యం, పార్వతి, చాందిని, లక్ష్మి, కుమారి, మాధురి, తారాదేవి, వెంకటమ్మ పాల్గొన్నారు.

పెంచిన మెట్రో చార్జీలను తగ్గించాలి

సాక్షి,సిటీబ్యూరో: హైదరాబాద్ మెట్రో రైల్ నిర్వాహకులైన ఎల్అండ్‌టీ యాజమాన్యం ఇటీవల భారీగా పెంచిన మెట్రోచార్జీలను తగ్గించాలని సీపీఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి సత్యం ఓ ప్రకటనలో తెలిపారు. మెట్రో రైలు ప్రారంభానికి ముందు ఎల్అండ్‌టీ యాజమాన్యం ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందానికి అదనంగా ఇప్పటికే చార్జీలు వసూలు చేస్తుందన్నారు. ప్రయాణికులపై ఇప్పటికే తీవ్రమైన భారం పడుతుందని, ఇలాంటి నేపథ్యంలో చార్జీలు పెంచడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 269 ఎకరాల భూమిని ఎల్అండ్‌టీ యాజమాన్యానికి ఇచ్చిందని, దీన్ని వ్యాపారీకరించడం ద్వారా ఆదాయం పొందవచ్చన్నారు.

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్!



సుభాష్‌నగర్: నిత్యం రద్దీగా ఉండే గాజులరామారం ప్రధాన రోడ్డులోని చిత్తారమ్మ దేవి గుడి వద్ద మ్యాన్‌హోల్ నోరు తెరుచుకుంది. మ్యాన్ హోల్ పైకప్పు లేకపోవడంతో స్థానికులు కర్రలను ఏర్పాటు చేశారు. సంబంధిత అధికారులు ప్రమాదం జరగకముందే దృష్టి సారించి మ్యాన్‌హోల్‌పై పైకప్పును ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

పారిశుద్ధ్య సమస్యపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న ఉప కమిషనర్ నరసింహ



సమావేశంలో పాల్గొన్న శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లు

కుత్బుల్లాపూర్: పారిశుద్ధ్య సమస్యపై శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లు అప్రమత్తంగా ఉండాలని కుత్బుల్లాపూర్ ఉప కమిషనర్ నరసింహ, వైద్య ఆరోగ్య అధికారి కవిత అన్నారు. సర్కిల్ కార్యాలయంలో జీడిమెట్ల, కుత్బుల్లాపూర్, సుభాష్ నగర్, రంగారెడ్డి నగర్ డివిజన్లకు సంబంధించిన శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లతో మంగళవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇళ్లల్లో నుంచి చెత్త రిక్షాలో వేస్తున్న చెత్త వరకు ప్రతీది బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే వారిని గుర్తించి జరిమానా విధించాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో వస్తున్న ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని సూచించారు. కొంత మంది ఫీల్డ్ అసిస్టెంట్లు మొక్కుబడిగా పనులు చేస్తున్నారని ఫిర్యాదులు ఉన్నాయని, వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించార.

బాలల సదనం పిల్లల్లో సృజనాత్మకత పెంపొందించాలి



బాలురతో మాట్లాడుతున్న సీతా దయాకర్‌రెడ్డి

నిజాంపేట్: బాలల సదనంలో ఆశ్రయం పొందుతున్న పిల్లలకు మానసిక వికాసం, సృజనాత్మకతను పెంపొందించడంతోపాటు విద్యా, వైద్య సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర చైల్డ్ ప్రొటెక్షన్ అండ్ చైల్డ్ రైట్స్ కమిటీ చైర్‌పర్సన్ కొత్తకోట సీతా దయాకర్‌రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం గాజుల రామారం ప్రభుత్వ బాలుర ప్రత్యేక సదనాన్ని కమిటీ సభ్యులు కంచర్ల వందనాగౌడ్, మర్రిపల్లి చందన, బి.అపర్ణ, గోగుల సరిత, ప్రేమలత అగర్వాల్, బి.వచన్‌కుమార్‌లతో కలిసి ఆమె సందర్శించారు. అనంతరం ఐటీసీఎల్‌ను సందర్శించి బాలురతో మాట్లాడి పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో సదనం పర్యవేక్షణ అధికారి ఏఎస్ సుజాత గౌతమి, డిప్యూటీ సూపరింటెండెంట్ వై.కాశీనాథ్, ఎల్.ఉమేష్, టీచర్స్, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.